

పట్టణంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పర్యటన

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ గురువారం పట్టణంలో పర్యటించారు. స్థానిక మున్సిపల్ ఆఫీసు వెనక ఓవర్ హెడ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, జంగిల్ క్లియరెన్స్ చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. అలాగే స్థానిక 14వ వార్డు హిందూ బరియల్ గ్రౌండ్ వద్ద ఉన్న డంపింగ్ యార్డులో పారిశుధ్య వాహనాల ట్రిప్ లాగ్ బుక్లను తనిఖీ చేసి, ముంపు ప్రాంతాల్లో నీటిని తోడాలన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఛైర్ పర్సన్

కామ్రేడ్.. ఇక సెలవు



సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంతో తీవ్ర దిగ్భ్రాంతి
జిల్లాతో అనుబంధం గుర్తు చేసుకుని తల్లడిల్లిన కమ్యూనిస్టు శ్రేణులు
పలుచోట్ల సంతాప సభలు, పాల్గొన్న వివిధ పార్టీల నేతలు

ప్రజాశక్తి - డెస్క్

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం జిల్లాలోని కమ్యూనిస్టు శ్రేణులను, అభ్యుదయవాదులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాతో, జిల్లావాసులతో ఉన్న సంబంధాన్ని నేతలు, కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు. ఏచూరి విద్యార్థి నేతగా ఉన్నప్పుడే ఆయనకు జిల్లాతో అనుబంధం ఉంది. ఆయన ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షునిగా 1985లో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆ సందర్భంగా అక్కడి పాత బస్టాండ్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు స్మారక ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సీతారాం ఏచూరి ప్రసంగించారు.

1994లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఆచంట నియోజకవర్గం నుంచి బరిలో నిలిచిన సిపిఎం అభ్యర్థి దిగుపాటి రాజగోపాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఆచంటలో నిర్వహించిన సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుని హోదాలో ఏచూరి పాల్గొని ప్రసంగించారు.

2018 ఫిబ్రవరిలో జరిగిన సిపిఎం రాష్ట్ర మహాసభలో సీతారాం ఏచూరి మూడు రోజులపాటు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.

ఏచూరి మృతి పట్ల జిల్లాలోని సిపిఎం నేతలు, కార్యకర్తలతోపాటు వామపక్ష నేతలు, కార్యకర్తలు తీవ్ర సంతాపం తెలిపారు. వివిధ పార్టీల నేతలు సైతం రాజ్యసభలో ఏచూరి ప్రసంగాలను, వివిధ అంశాలపై ఆయన విశ్లేషణలను గుర్తు చేసుకుని మంచి నేతను కోల్పోయామని పేర్కొన్నారు.

ఇప్పటికే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సీనియర్ నేత మాజీ ఎంఎల్ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్‌ఎస్), ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, రైతునేత వలవల శ్రీరామ్మూర్తి వరుస మరణాలతో తీరని లోటుగా తల్లడిల్లుతున్న సందర్భంలోనే నరసాపురంలో సిపిఎంలో, సిఐటియులో క్రియాశీల నేతగా ఉన్న పొన్నాడ రాము (బాబాయ్) ఆకస్మిక మృతి అందరినీ నివ్వెరపర్చింది. ఇదే సమయంలో జిల్లాతో అనుబంధం, అందరికీ ఆత్మీయ నేతగా ఉన్న సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు శ్రేణులను తీవ్ర వేదనకు గురిచేసింది.



భీమవరంలో సిపిఎం రాష్ట్ర మహాసభ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీతారాం ఏచూరి (ఫైల్‌ఫోటో)



భీమవరంలో ఏచూరి, ప్రకాష్‌కరత్‌కు త్రిపుర సంఘీభావ నిధి అందిస్తున్న సిపిఎం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నేతలు (ఫైల్‌ఫోటో)



భీమవరం వచ్చిన సందర్భంగా లౌకికతత్వ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్నారంటూ సీతారాం ఏచూరిని సత్కరించిన ముస్లిం నేతలు (ఫైల్‌ఫోటో)



సిపిఎం సీనియర్ నేత ఆర్‌విఎస్‌కు సీతారాం ఏచూరి ఆత్మీయ పలకరింపు (ఫైల్‌ఫోటో)



అయోధ్యలంకలో నీట మునిగిన ప్రధాన రహదారి

వరద గోదావరి తగ్గుముఖం

లంక గ్రామాలను వీడని వరద నీరు

ప్రజాశక్తి - ఆచంట

వశిష్ట గోదావరి వరద ఉధృతి గురువారం సాయంత్రం నుంచి తగ్గుముఖం పట్టింది. ధవళేశ్వరం నుంచి దిగువకు పెద్దఎత్తున నీరు విడుదల చేయడంతో వశిష్టగోదావరి గురువారం ఉదయం ప్రమాదకర స్థాయిలో ప్రవహించింది. లంక గ్రామాల్లోకి వరద నీరు చేరుకుంది. మండలంలోని పుచ్చల్లంక, రాయిలంక, నకిడిలంక ముంపుబారిన పడ్డాయి. అయోధ్యలంకలో పల్లపు ప్రాంతాల్లోకి వరద నీరు చేరుకుంది. ఇళ్లను చుట్టుముట్టింది. అయోధ్య లంకలో ప్రధాన రహదారిపై వరద నీరు ప్రవహించింది. పుచ్చలంక వాసులైతే పడవలపై సంచరించారు. ఆనగార్లంకలో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. పశువులను ఎత్తైన ప్రాంతాలకు తరలించినా పశుగ్రాసం కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. లంకల్లోని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు.

జలదిగ్బంధంలోనే మాచేనమ్మ ఆలయం

పెదమల్లంలోని ప్రసిద్ధిగాంచిన మాచేనమ్మ, పల్లాలమ్మ ఆలయం గురువారం వరద ఉధృతికి మరింత నీట మునిగింది. యాత్రికులు ఆలయం వద్దకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పెదమల్లం పర్యాటక కేంద్రం, కోడేరులోని వెంకటేశ్వరస్వామి ఆలయం, ఆత్మీయ సేవా కేంద్రం నీట మునిగాయి. భీమలాపురం ఏటిగట్టు దిగువన ఉన్న కాపులపాలెం కాలనీలోకి వరద నీరు ప్రవేశించింది. కాలనీలో పలు అంతర్గత రహదారులు నీట మునిగాయి. ప్రధాన రహదారిపై వరదనీరు ప్రవహించింది. లంక గ్రామాల్లో వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు కొనసాగాయి. ఇన్‌ఛార్జి తహశీల్దార్ డి.సుగుణసంధ్య, ఎంపిడిఒ నరసింహప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మూర్తిరాజు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలి

రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి - భీమవరం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కును తాకట్టు పెట్టే, ప్రయివేటీకరించే ప్రయత్నాలు మానుకోవాలని రైతు, కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యాన ప్రకాశం చౌక్‌లో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయలు బాబూరావు మాట్లాడారు. అనేక మంది ప్రాణ, ఆస్తి త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు నష్టాల ఊబిలో కూరుకుపోయిందని పాలకులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. గత పదేళ్లుగా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవల జరిగిన ఎన్నికల్లో సీట్లు తగ్గిపోయినప్పటికీ కొన్ని రాష్ట్రాల్లోని అధికార పార్టీలను బెదిరించి లొంగదీసుకుని తన పెత్తనాన్ని సాగిస్తుందన్నారు. ఎఐటియుసి నాయకులు చెల్లబోయిన రంగారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ నష్టాలకు పాలకులే కారణమన్నారు. గడిచిన పదేళ్లలో దేశానికే తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కును పరిరక్షించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేమీ లేవన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, రైతుసంఘం జిల్లా నాయకులు ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి విశాఖ ఉక్కు విషయంలో పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు అధ్యక్షత వహించగా నేతలు డి.కళ్యాణి, ఎం.ఆంజనేయులు, ఎం.వైకుంఠరావు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణంరాజు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను ఆపాలని, అమ్మకం ఆపాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీస్ ఐల్యాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకానికి పెట్టి మోడీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. తక్షణం ఆ ప్రయత్నాలు ఆపాలన్నారు. కార్యక్రమంలో నేతలు చిర్ల పుల్లారెడ్డి, సత్తి కోదండరామిరెడ్డి, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, జవ్వాది శ్రీను, చిటికిన రాము, పోతు శ్రీను, నరమాల కృష్ణ, తేతలి నాగిరెడ్డి, మేట్రేటి రమణ, పులిమంతుల రమణ, కుంచంగి నానాజీ, గొర్రెల సతీష్‌కుమార్, యడవల్లి వెంకటదుర్గారావు, పతివాడ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

తణుకు : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ ఆపి, సెయిల్‌లో విలీనం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక నరేంద్ర సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యాన కేంద్రం తీరును నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కును అమ్మేస్తే తెలుగు ప్రజల కోపాగ్నిలో మాడి మసికావడం ఖాయమన్నారు. ఉక్కు పరిశ్రమను సెయిల్‌లో కలపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార రంగారావు, అడవి నిర్మలాదేవి, గుబ్బల గోపీ, రమేష్, అయ్యప్ప, రాఘవేంద్రరావు, బక్షాలి, శ్రీనివాస్, సుధాకర్, కిషోర్, విజయకుమార్, శ్రీనివాసరాజు, రామకృష్ణ, గోవిందరాజు పాల్గొన్నారు.



భీమవరంలో నిరసన



తాడేపల్లిగూడెంలో..



తణుకులో..

ఏచూరి మరణం పీడిత ప్రజలకు తీరనిలోటు



నరసాపురం : సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - నరసాపురం

మార్క్సిస్టు మేధావి, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశంలోని వామపక్ష శ్రేణులకు, వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న ఏచూరి మృతి వార్త తెలియగానే గురువారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచే ఆయన దేశ ప్రజలకు విశేష సేవలందించారన్నారు. ఆయన ఢిల్లీలోని జవహర్‌లాల్ యూనివర్సిటీలో చదువుకుంటున్న రోజుల్లోనే యూనివర్సిటీ అధ్యక్షునిగా ఎన్నికై విద్యార్థుల సమస్యలపై పలు పోరాటాలు నిర్వహించారన్నారు. ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించి భారతదేశంలో విద్యార్థి ఉద్యమ నిర్మాణానికి ఎంతో కృషి చేశారన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యునిగా, పొలిట్‌బ్యూరో సభ్యునిగా పని చేసి 2015 నుండి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేశంలో పార్టీ నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలో మతతత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ముమ్మరంగా సాగిస్తూ నిష్కలంక దేశభక్తునిగా సేవలందిస్తున్నారని తెలిపారు. రాజ్యసభ సభ్యునిగా రెండుసార్లు ఎన్నికైన సీతారాం ఏచూరి దేశంలోని వివిధ సమస్యలపై తనదైన శైలిలో ప్రజలవాణిని పార్లమెంట్‌లో బలంగా వినిపించారన్నారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం అవిశ్రాంతంగా తన పోరాటాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. దేశంలో సిపిఎం ఉద్యమాన్ని, వామపక్ష ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఏచూరి సాగిస్తున్న కృషి, పాత్రను ప్రజలు మరిచిపోలేరన్నారు. మతోన్మాదుల దుందుడుకు చర్యలను నిలువరించి సమైక్య దృక్పథంతో దేశ ప్రజల్ని ఐక్యపరుస్తున్న తరుణంలో ఏచూరి మరణించటం దేశంలోని లౌకికశక్తులకు తీరని లోటన్నారు. ఏచూరి ఆశయాలను కొనసాగించడానికి దేశంలో విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకెళ్లటానికి అందరూ కృషి చేయడమే ఆయనకు అర్పించే నివాళని బలరాం అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కొవ్వలి యతిరాజారామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న రాజకీయ సవాళ్ల నేపథ్యంలో మృతి చెందడం తీరని లోటన్నారు. ఈ సందర్భంగా సిపిఎం శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, సిపిఎం నాయకులు పొగాకు నారాయణరావు, తెలగంశెట్టి సత్యనారాయణ, బొక్కా శ్రీనివాస్, కుక్కల శ్రీరామ్మూర్తి, కౌరు శ్రీనివాస్, బూడిద జోగేశ్వరరావు, కోరాడ బద్రి, పున్నాని అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం: సీతారాం ఏచూరి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ఎన్నో పోరాటాలు చేసి ప్రజా ఉద్యమనేతగా ఎదిగిన ఏచూరి అందరికీ ఆదర్శనీయులన్నారు. ఏచూరి ఆశయసాధనకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నేతలు వాసుదేవరావు, వైకుంఠరావు, ఇంజేటి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు చోట్ల సంతాప సభలు

గణపవరం : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణం పార్టీకి తీరనిలోటు అని సిపిఎం మండల కమిటీ నాయకులు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం జరిగిన సంతాప సభలో పాల్గొన్న పార్టీ సీనియర్ నాయకులు పి.గోవిందు, దండు రామలింగరాజు మాట్లాడుతూ ఏచూరి మరణం దేశంలో వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు అన్నారు. మంచి సిద్ధాంత కర్త, ఉపన్యాసకుడిగా పేరుపొందిన వ్యక్తి అని అన్నారు. ప్రజా పార్లమెంటరీగా రాణించారన్నారు. సభలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రమణారావు, నాయకులు దండు రామలింగరాజు, కోనా శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, ఎస్.సంజీవీరావు, గవర సత్యనారాయణ మాట్లాడారు.

ఆచంట : అతి చిన్న వయసులోనే ప్రజా ఉద్యమాల వైపు ఆకర్షితులై తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకూ ఎర్రజెండా వీడలేని ప్రజా ఉద్యమ నేత, సిపిఎం ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ అన్నారు. ఏచూరి మతికి మండలంలోని ఆచంట, వల్లూరు గ్రామ శాఖ సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా ఆచంటలో సిపిఎం కార్యాలయం వద్ద, వల్లూరులో సిపిఎం అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఇందుకూరి సూర్యనారాయణ రాజు, సిర్రా నరసింహమూర్తి, బొర్రా ధర్మారావు, ఎస్‌విఎన్.శర్మ, రంగారావు, జయరాజు, బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, వద్దిపర్తి శ్రీను, చంటిబాబు, బ్రహ్మయ్య, నెక్కంటి కృష్ణ, పద్మారావు, బొబ్బ సత్యనారాయణ, దుర్గాప్రసాద్, బద్దా ప్రసాద్, నెక్కంటి వీరబ్రహ్మం, ఎస్ఎఫ్ఐ బాలల సంఘం నేతలు శ్రీపాద ప్రజ్వల, శ్రీపాద ప్రభవ, యుటిఎఫ్ మాజీ నాయకులు కనుమూరి రాయపరాజు, జోగి వెంకట సత్యనారాయణ, శ్రీరాములు, టి.సుబ్బారావు, కె.సూర్యనారాయణ, పంది అప్పారావు, ఎ.ఆంజనేయులు పాల్గొన్నారు.

తణుకు : సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరికి పట్టణ కమిటీ ఘనంగా నివాళులర్పించింది. స్థానిక అమరవీరుల భవనం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ప్రతాప్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి (ఎస్ఎఫ్ఐ) విద్యార్థి ఉద్యమం నుంచి ప్రారంభించి సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శిగా ఎదిగారన్నారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమించేవారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గార రంగారావు, పి.రాజు, బి.పెద్దిరాజు, జి.గంగరాజు, హర్ష భాస్కరరావు పాల్గొన్నారు.

ఆకివీడు: సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తవిటి నాయుడు మాట్లాడగా పెంకి అప్పారావు, షేక్ వలీ, డోకల లక్ష్మి, సందక.ఉదయకుమారి, బివి.వర్మ, డోకల సత్యనారాయణ, సందక సూరిబాబు, బొడ్డుపల్లి రాంబాబు, గేదెల ధనుష్, గేదెల లావణ్య, బొక్కా కళ్యాణి, పంపన కృష్ణవేణి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

పాలకొల్లు: సీతారాం ఏచూరి ఆకస్మిక మతి యువతరానికి తీరని లోటని ఆచంట మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్ చెప్పారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయన ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులుగా ఉన్న సమయంలో తాము ఆంధ్రా యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ లీడర్లుగా పని చేశామని గుర్తు చేశారు. 1994లో తాను ఆచంటలో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ప్రచారానికి వచ్చారని గుర్తు చేసుకున్నారు.



భీమవరం : సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఏచూరి మృతిపై సిపిఎం జిల్లా కమిటీ దిగ్భ్రాంతి

ప్రజాశక్తి - భీమవరం

సిపిఎం ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల ఆ పార్టీ జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా కార్యదర్శి బి.బలరాం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో వామపక్ష ఉద్యమం ఒక పోరాట యోధుడ్ని కోల్పోయిందని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమ నాయకునిగా ఎమర్జెన్సీ కాలంలో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని, సిపిఎం నేతగా, పొలిట్‌బ్యూరో సభ్యునిగా, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం ఆయన ఉద్యమ ప్రస్థానం ఎంతో ఉత్తేజపూరితమైనదని తెలిపారు. సీతారాం ఏచూరి మృతి సిపిఎంకు, వామపక్ష ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా పార్టీ కార్యాలయాలపై జెండాలను సంతాప సూచకంగా అవనతం చేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు.

సిపిఐ సంతాపం..

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఐ జిల్లా సమితి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో కమ్యూనిస్టు, వామపక్ష ఉద్యమం ఒక పోరాట యోధుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు, లౌకికవాదానికి తీరని లోటని పేర్కొన్నారు. మతతత్వ వాదులు పెట్రేగిపోతూ ప్రజాస్వామ్యానికి, వామపక్ష, లౌకికవాదానికి, దేశ సమగ్రతకు సవాళ్లు విసురుతున్న నేటి తరుణంలో సీతారాం ఏచూరి వంటి కమ్యూనిస్టు యోధుల మృతి తీరని లోటుగా పేర్కొంటూ నివాళులర్పించారు.

నష్టపోయిన రైతుల రుణాలు రీషెడ్యూల్ చేయాలి

బ్యాంకర్లు ఉదారంగా వ్యవహరించాలి - కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్టపోయిన రైతుల రుణాలను రీషెడ్యూల్ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. రైతులు, కౌలురైతులు సంతృప్తి చెందేలా పంట రుణాలను బ్యాంకర్లు ఉదారంగా మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టరేట్‌లో యుబిఐ, నాబార్డు, సంబంధిత అధికారులతో అత్యవసర డిసిసి బ్యాంకర్ల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ రెండుసార్లు వచ్చిన అధిక వర్షాలు, వరదల వల్ల జిల్లాలో జూన్‌లో 94 గ్రామాల్లో 5,297,32 హెక్టార్లలో పంట దెబ్బతిని 9,918 మంది రైతులు నష్టపోయారన్నారు. జులై, ఆగస్టుల్లో 122 గ్రామాల్లో 3,454,89 హెక్టార్లులో 6,050 మంది రైతులు నష్టపోయారన్నారు. హార్టికల్చర్ 238 హెక్టార్లకు 963 రైతులు నష్టపోయారని తెలిపారు. నష్టపోయన రైతులు, కౌలు రైతులకు పంటరుణాలు విరివిగా ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కొత్తగా జాయింటు లయబిలిటీ, జెఎల్ గ్రూపులు ఏర్పాటు చేసి గ్రూపు హామీపై రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్‌ఒ జె.ఉదయభాస్కరరావు, యుబిఐ రీజనల్ హెడ్ టి.సంగీతకుమారి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్, నాబార్డు డిడిఎం టి.అనిల్‌కాంత్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా పశుసవర్ధక శాఖాధికారి డాక్టర్ కె.మురళీకృష్ణ, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖాధికారి యు.మంగపతిరావు, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచి రత్నరాజు మృతి

ప్రజాశక్తి - పెనుగొండ


రత్నరాజు (ఫైల్‌ఫోటో)

మాజీ సర్పంచి బిరుదుగంటి రత్నరాజు (55) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. రాజమండ్రి బొల్లినేని ఆసుపత్రిలో మృతి చెందారు. సిద్ధాంతం సొసైటీ కార్యదర్శిగా విధులు నిర్వహించి అనంతరం సిద్ధాంతం సర్పంచిగా టిడిపి అభ్యర్థి బిరుదు గంటి రత్నరాజు 2014-19లో సర్పంచి పదవి చేపట్టారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారికి వివాహాలు జరిగాయి. శుక్రవారం తన స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని బంధువులు తెలిపారు.

అన్నసమారాధనకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కాళ్ల

అన్న సమా రాధనకు దాట్ల శ్రీదేవి ట్రస్టు అధినేత దాట్ల వెంకట రామరాజు నగదు అందించేందుకు ముందు కొచ్చారని ట్రస్ట్ సభ్యులు పెన్మెత్స నాగరాజు పేర్కొన్నారు. కాళ్లకూరు గ్రామ వెంకటాపురం ప్రాంతంలో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకల సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమానికి ఆర్థిక సాయం గురువారం అందజేశారు. అన్నదాన నిమిత్తం రూ.10,116 ట్రస్ట్ సభ్యులు పెన్మెత్స నాగరాజు, ఈదా భోగేష్ వేటుకూరిమూడు అందజేశారు.

సీసలిలో అన్న సమారాధన

ప్రజాశక్తి - కాళ్ల

సీసలి సాయిబాబా ఆలయంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తోరం అనంతలక్ష్మి సత్యవతిదేవి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం గురువారం నిర్వహించారు. ఉనికిలికి చెందిన నెక్కంటి ఆనంద్ -సుబ్బమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు స్వర్ణప్రసాద్, రామలక్ష్మి దంపతులు ఆర్థిక సహకారం, వెంపకు చెందిన పోత్తూరి అంజనేయరాజు దంపతులు, భీమవరానికి చెందిన కొత్తపల్లి రామకృష్ణ, శ్రీవంతి దంపతులు, కోపల్లెకు చెందిన జవ్వాది శ్రీరామ సత్యసురేష్ దంపతులు, మాలవానిపప్పుకు చెందిన వేగేశ్న శ్రీనివాసరాజు, బంగారమ్మ దంపతులు, నరసాపురానికి చెందిన కోంపల్లి రామసత్యం దంపతుల ఆర్థిక సహకారంతో అఖండ సమారాధన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో యాత్రికులు ఆలయానికి వెళ్లి బాబాను దర్శించుకున్నారు.

మొగల్తూరు : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం అన్న సమారాధనలు చేశారు. మొగల్తూరులోని కోట వద్ద, ఆదర్శనగర్ కాలనీ, హైస్కూల్ వద్ద రామన్నపాలెం పంచాయతీ పరిధి బాదవలోని చవితి ఉత్సవాలు ముగింపును పురస్కరించుకుని అన్న సమారాధన చేశారు.

ఐరన్ మాత్రలతో రక్తహీనత నివారణ

ప్రజాశక్తి - గణపవరం

ఐరన్ మాత్రలు వాడడం వల్ల రక్తహీనతను నివారించవచ్చని కాశిపాడు ఆరోగ్య ఉపకేంద్రం ఆరోగ్య సహాయకులు నామాల రాజు తెలిపారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా గురువారం కాశిపాడు హైస్కూల్ విద్యార్థులకు ఐరన్ మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐరన్ మాత్రలు వాడడం వల్ల రక్తహీనతను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్‌ఎస్‌ఆర్.ప్రసాద్, ఎఎన్‌ఎం.శివకుమారి, ఎంఎల్‌హెచ్‌పి పి.రమ్యశ్రీ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

'రాష్ట్రానికే మంత్రి నిమ్మల గర్వకారణం'

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గం నుంచి 3 సార్లు ఎంఎల్‌ఎగా గెలిచి హ్యాట్రిక్ సాధించిన మంత్రి నిమ్మల రామానాయుడు రాష్ట్రానికే గర్వకారణమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పాలకొల్లు పట్టణాధ్యక్షుడు జీవిఎల్ అన్నారు. పాలకొల్లులో బాబు కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాబు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలను ఆపలేంగానీ నష్టాన్ని తగ్గించవచ్చని, అందుకు సమర్ధుడైన సిఎం చంద్రబాబు అని నిరూపించారని తెలిపారు. సమావేశంలో నాయకులు కర్నేన గౌరు నాయుడు, ధనాని సూర్య ప్రకాష్, వల్లభు శ్రీనివాస్ మాట్లాడారు.

పేద విద్యార్థులకు సాయం అభినందనీయం

ప్రజాశక్తి - మొగల్తూరు

పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ఎంపిడిఒ ఉండ్రు బాబ్జీరాజు అన్నారు. మొగల్తూరులోని ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం వీర సీతారామాంజనేయ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికీ రూ.పది వేల చొప్పున చెక్కు అందజేశారు. పేద విద్యార్థులైన విజయ్ కుమారి, కాళీపట్నం గ్రామానికి చెందిన వాకా పావని, ముత్యాలపల్లి గ్రామానికి చెందిన బంధన శ్రీజ ట్రస్ట్ అధ్యక్షులు సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఈ ఉపకరణను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ … శ్యామ్యూల్‌జాన్ ఉన్నారు.

పారిశుధ్యం మెరుగుకు కృషి

నరసాపురం: పట్టణంలో పారిశుధ్యం మెరుగుపర్చేందుకు ప్రజాప్రతినిధులు, కింది స్థాయి సిబ్బంది సహకారంతో కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య తెలిపారు. ఇటీవల బదిలీపై వచ్చిన నరసాపురంలో బాధ్యతలు చేపట్టిన కమిషనర్ శ్రీరామ తన ఛాంబర్లో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తను బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఈ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి ఫిర్యాదులను ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్, చైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, కౌన్సిల్ సభ్యుల సూచనలు, సలహాల మేరకు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆర్ఒ నాగాజీ మాట్లాడారు.

సమాచార హక్కుపై అవగాహన

ఉండి: సమాచార హక్కు చట్టం పౌరులకు ఎంతో విలువైన హక్కు అని ఉండి మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య అన్నారు. గురువారం ఉండి మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై మండల వ్యవసాయ అధికారి సంధ్య అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సమాచార హక్కు పౌరులకు ఎంతో విలువైన హక్కు అన్నారు. ఈ చట్టంలో ప్రతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక పౌర సమాచార అధికారి సమాచార హక్కు చట్టం పేర్కొన్న విధులను నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కావలి నాగార్జున, మండల అభివృద్ధి అధికారి శిష్ట రవీంద్ర పాల్గొన్నారు.

వివేకానందలో గ్రాండ్ పేరెంట్స్ డే

తణుకు: ఒకప్పుడు ప్రేమానురాగాలు పంచుకోవడానికి ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, ఇప్పుడు చిన్న కుటుంబాలుగా ఉన్నాయని, ప్రస్తుత సమాజంలో కోల్పోతున్న నైతిక విలువలు కాపాడుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి అన్నారు. గురువారం స్థానిక వివేకానంద గ్లోబల్ స్కూల్ (సిబిఎస్‌ఇ)లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య ఉషారాణి మాట్లాడుతూ కుటుంబ విలువలతో పాటు కుటుంబంలో ఉన్న ప్రతివారితోను సత్సంబంధాలు పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సంయుక్త కార్యదర్శి చిట్టూరి వెంకటసుబ్బారావు, కార్యదర్శి చిట్టూరి దీనారాణి, ప్రిన్సిపల్ ఆర్.రవీంద్రబాబు పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజా సేవకురాలు సీతారామలక్ష్మి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - భీమవరం

టిడిపి నియోజకవర్గ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి పుట్టినరోజు పురస్కరించుకొని పలుసేవా కార్యక్రమాలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బధిర పాఠశాలలోని చెవుడు, మూగ విద్యార్థులకు పండ్లు, టిఫినుబాక్సులు, దుప్పట్లు పంపిణీ చేసిన అనంతరం భీమవరం పాతబస్టాండ్ వద్ద ఎంఎల్‌ఎ అంజిబాబు కూటమి నాయకులతో కలిసి జన్మదినోత్సవ కేక్ కటింగ్ చేసి పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, టిడిపి … మెరగాని నారాయణమ్మ, వీరవాసరం … పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచి స్కూటీలు దగ్ధం

తణుకు రూరల్ : తణుకు మండలం వేల్పూరు గ్రామ మాజీ ఉప సర్పంచి, టిడిపి నాయకులు రెడ్డి నరేంద్రప్రసాద్‌కు చెందిన రెండు స్కూటీలను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి దగ్ధం చేశారు. ఇంటి ముందు పార్కు చేసిన వాహనాలు ఉదయం లేచి చూసేసరికి దగ్ధమై ఉన్నట్లు గుర్తించారు. రెడ్డి నరేంద్రప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తణుకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజిని పరిశీలించిన పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

వరద బాధితులకు సిఐటియు రూ.25 వేల సాయం

ప్రజాశక్తి - భీమవరం

బుడమేరు వరద వల్ల తీవ్రంగా నష్టపోయిన విజయవాడ ప్రజలకు భీమవరం సిఐటియు రూ.25 వేలు ఆర్థిక సహకారం చేసింది. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్‌కు ఆర్థిక సహకారాన్ని నేతలు అందజేశారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ విజయవాడలో సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయ శిబిరాలు ఏర్పాటు చేసి రోజూ ప్రజలకు కావాల్సిన తాగునీరు, భోజనాలు, పాలు ఇంటింటికీ అందిస్తున్నారన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ బాధితులను ఆదుకోవాలని ఇచ్చిన పిలుపును అందిపుచ్చుకుని భీమవరం బజార్ లాగుడు బండ్లు ముఠా కార్మిక సంఘం (సిఐటియు) 25 వేల రూపాయలు అందించడం అభినందనీయమన్నారు. వరదల వల్ల భారీ నష్టం సంభవించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సిన స్థాయిలో స్పందించలేదని విమర్శించారు. వెంటనే రూ.పది వేల కోట్లు వరద నష్టంగా తక్షణ సాయంగా రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. రోజు కూలీ చేసుకునే కార్మికులు రూ.25 వేల ఆర్థిక సహకారం అందించడం గొప్ప విషయమన్నారు. ఇప్పటికే తమ జట్టుల్లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.50 వేల అందిస్తున్నారని, సమాజంలో ఇతర కార్మికులకు స్ఫూర్తిగా నిలవడం అభినందనీయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వాసుదేవరావు, ఎం.ఆంజనేయులు, రాము, శ్రీను, కె.అప్పన్న పాల్గొన్నారు.


సాయం అందజేస్తున్న నేతలు

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

పాలకొల్లు మండలం లంకలకోడేరు సెక్టార్లోని చింతలపాలెం అంగనవాడీ కేంద్రం వద్ద పౌష్టికాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఇందిర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. గర్భిణులు, బాలింతలు ఆహారంలో ఆకుకూరలు, పండ్లు, కాయగూరలు ఉండే విధంగా చూసుకోవా లన్నారు. అంగన్‌వాడీ నుంచి ఇచ్చే బాల సంజీవని కిట్లు తప్పకుండా గర్భిణులు, బాలింతలు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవేణి, బాలింతలు పాల్గొన్నారు.

పెనుమంట్ర : గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే సమగ్ర ఆహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పెనుమంట్ర ఐసిడిఎస్ సిడిపిఒ ఎ.కృష్ణకుమారి కోరారు. బుధవారం నత్తారామేశ్వరం-3 అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన మాసోత్సవ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న బాల సంజీవని కిట్‌పై ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి.వరలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు టివిఎన్‌వి.సత్యనారాయణ రెడ్డి, ఆశాలు పాల్గొన్నారు.

ఆచంట : చిన్నారులు, గర్భిణులకు అందాల్సిన పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ కొడమంచిలి సెక్టార్ సూపర్‌వైజర్ సూర్యకుమార్ తెలిపారు. పౌష్టికాహారం మాసోత్సవాల్లో భాగంగా గురువారం కొడమంచిలి సెక్టార్ పరిధిలో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలను అందించే వంటకాలను తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి జక్కంశెట్టి చంటి, జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.కృష్ణవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండి : పోషక విలువలున్న పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను అధిగమించొచ్చని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.వెంకటనాగలక్ష్మి అన్నారు. పాందువ్వలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవంలో ఐసిడిఎస్ సిడిపిఒ వాణి విజయరత్నం సూచనల మేరకు పాల్గొన్న సూపర్‌వైజర్ వెంకట నాగలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి, ఎఎన్‌ఎం కె.వెంకటరమణ, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్టి చేతులు.. పెద్ద సాయం

విజయవాడ వరద బాధితులకు చిన్నారుల సాయం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పెదతాడేపల్లి లోటస్ హైస్కూల్ విద్యార్థులు మరోసారి తమ దాతృత్వాన్ని చాటారు. భారీ వర్షాల కారణంగా విజయవాడ నగరం వరద ముంపునకు గురైన తరుణంలో బాధితులకు ప్రతి ఒక్కరూ తమ వంతులో భాగంగా లోటస్ స్కూల్ విద్యార్థులు ముఖ్యమంత్రి వరద సహాయ నిధికి మేము సైతం అంటూ విరాళాలు సేకరించారు. తద్వారా 5 లక్షల 60 వేల రూపాయలను చెక్కును గురువారం తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్‌కు పార్టీ కార్యాలయంలో అందజేశారు. చిన్నారులు అయినప్పటికీ వాళ్ల సాయం వారి పెద్ద మనసును తెలియజేస్తోందని ఎంఎల్‌ఎ విద్యార్థులను ప్రశంసించారు. కష్టంలో తోడుండాలనే మానవత్వ విలువలను పిల్లల్లో కలిగించాలని, అది పాఠశాల స్థాయి నుండే సాధ్యమని ప్రిన్సిపల్ దేవిప్రియ తెలిపారు. కార్యక్రమానికి తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆమె అభినందనలు తెలిపారు.

భీమవరం : మాజీ విప్, మాజీ ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ మనువడు గ్రంధి షణ్ముఖ్ విజయవాడ ముంపు బాధితుల కోసం తనవంతుగా రూ.20,850 చెక్కును కలెక్టర్ చదలవాడ నాగరాణికి అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడలో కొన్ని డివిజన్లు అతలాకుతలమై ఆ ప్రాంత ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని తెలిపారు. వారిని ఆదుకోవడానికి తాము సైతం అంటూ చిన్నారులు కూడా ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు, విద్యా సంస్థలు ముందుకొచ్చి దాతృత్వంతో విజయవాడ ముంపు బాధితులను ఆదుకుంటున్నారన్నారు. రెండో తరగతి చదువుతున్న గ్రంధి షణ్ముఖ్ తన వంతు సాయంగా బంధువుల నుంచి, తన పాకెట్ మనీ దాతృతంగా ఇవ్వడం సంతోషకరమన్నారు

తణుకు : విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని, మానవత్వంతో విరాళాలు వెల్లువెత్తుతున్నాయని ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రాధాకృష్ణ రూ.1,75,000 సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. అనంతరం తణుకు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురు పారిశ్రామికవేత్తలు, డాక్టర్లు, పలు రంగాలకు చెందిన వారు, సామాన్యులు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి పెద్ద మొత్తంలో చెక్కుల రూపంలో విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో మానవత్వం చాటుకోవడం అభినందనీయమని కొనియాడారు. విజయవాడ వరదలు మానవ తప్పిదం అంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. 11 సీట్లకు పరిమితం చేసి ప్రజలు బుద్ధి చెప్పినా ఆయన తీరులో మార్పు రాలేదన్నారు.

కంప్యూటరీకరణలో కాళ్లకూరు సొసైటీ ముందంజ

ప్రజాశక్తి - కాళ్ల



కాళ్లకూరు సొసైటీ భవనం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కంప్యూటరీకరణ పనులు 90 శాతం నమోదు పూర్తి చేసినట్లు సొసైటీ పర్సన్ ఇన్‌ఛార్జి కె.వర్జిని, సిఇఒ ఐ.శ్రీనివాస్ తెలిపారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వారు మాట్లాడుతూ కంప్యూటరీకరణ పనులకు సొసైటీ సిబ్బంది సేవలను వినియోగించుకున్నామన్నారు. సహకార సంఘంలో సభ్యత్వం కలిగిన సభ్యుల వివరాలను కంప్యూటరీకరించామన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం స్వావలంబన చేయడానికి ప్రభుత్వం కంప్యూటరీకరణ ప్రక్రియను చేపట్టిందన్నారు. కంప్యూటరీకరణ నమోదులో భాగంగా ఇప్పటి వరకూ 90 శాతం సొసైటీకి సంబంధించిన సభ్యులు వివరాల నమోదు, డిపాజిట్లు వివరాలు, అప్పుల వివరాలు, జిల్లా సహకార బ్యాంక్ వద్ద డిపాజిట్లు, అప్పుల వివరాలు నమోదు చేశామన్నారు. కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుకు సదరు డేటాను జాతీయస్థాయిలో అనుసంధానం జరుగుతుందన్నారు. తద్వారా పిఎసిఎస్ కార్యకలాపాల సామర్థ్యాన్ని పెంచడం, రుణాలను వేగంగా పంపిణీచేయడం, లావాదేవీల ఖర్చులను తగ్గించడం, చెల్లింపుల్లో అసమతుల్యతను తగ్గించడం జరుగుతోందన్నారు. సంఘాల కార్యకలాపాల్లో పారదర్శకత పెరుగుతోందన్నారు. రైతుల్లో పిఎసిఎస్ పనితీరులో విశ్వసనీయత పెరుగుతోందన్నారు. కామన్ అకౌంటింగ్ సిస్టమ్ (సిఎఎస్), మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్) అమలు ద్వారా పిఎసిఎస్‌ల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. రుణాలు పొందడానికి, రుణాలు రీషెడ్యూలు పనుల్లో రైతులకు వేగవంతమైన సేవలు అందించొచ్చన్నారు.

భీమవరంలో వైద్యుల రాష్ట్ర స్థాయి సమావేశాలు

నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహణ

చెవి, ముక్కు, గొంతు వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ కుమార్‌వర్మ


మాట్లాడుతున్న శంకర్ కుమార్ వర్మ

భీమవరం: భీమవరంలో చెవి, ముక్కు గొంతు వైద్యుల రాష్ట్ర వార్షిక సమావేశాలు ఈ నెల 13, 14, 15 తేదీల్లో రాధాకృష్ణ కన్వెన్షన్ హాలులో గోదావరి బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు చెవి, ముక్కు, గొంతు వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.శంకర్‌కుమార్‌వర్మ తెలిపారు. ఈ సమావేశాలకు రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 700 మందికిపైగా వైద్యులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. స్థానిక లీలాకృష్ణ కన్వెన్షన్ హాలులో రాష్ట్రస్థాయి సమావేశాలకు సంబంధించిన వివరాలను గురువారం ఆయన వెల్లడించి మాట్లాడారు. ఈ నెల 13న ముంబయి, కొల్‌కత్తా, జైపూర్ నగరాలకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన ఆధునిక శస్త్ర చికిత్సా మెళకువలను విపులంగా అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. 14, 15వ తేదీల్లో చెన్నయ్ నుంచి ప్రముఖ వైద్యులు కెకె.రామలింగం, డాక్టర్ రవిరామలింగం, బెంగుళూరు నుంచి దీపక్ హాల్దీపూర్, కోయంబత్తూరు (పోలాచి) నుంచి డాక్టర్ వి.ఆనంద్, న్యూఢిల్లీ నుంచి పద్మశ్రీ డాక్టర్ జెఎం.హాన్స్, ముంబై నుంచి డాక్టర్ మిలింద్, వి.కీర్తనే సిఎంసి రాయవెల్లూరు హాజరుకానున్నారని తెలిపారు. మణిపాల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన వైద్యులు వారి అనుభవాలను వైద్యులతో పంచుకోనున్నారని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు వైద్యుల రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాపారావు, సమావేశ ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ గొట్టుముక్కల బాలకృష్ణంరాజు, కోశాధికారి డాక్టర్ ఎం.రామకృష్ణ, విజయవాడ, విశాఖపట్నానికి చెందిన వైద్యులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతికి వ్యకాస సంతాపం

ప్రజాశక్తి - భీమవరం

ప్రజా ఉద్యమాల రథసారథి, సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పీడిత ప్రజలకు తీరనిలోటు అని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం తెలిపింది. ఏచూరి మృతికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి, జెక్కంశెట్టి సత్యనారాయణ సంతాపం తెలియజేశారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల రథసారథిగా గుర్తింపు పొందాలని, అప్పటి తరం నాయకులందరితో తలలో నాలుకలా పని చేశారని తెలిపారు. తుదిశ్వాస విడిచే వరకూ పీడిత ప్రజల, సిపిఎం రథసారధిగా పనిచేసిన వ్యక్తి సీతారాం ఏచూరి వారు తెలిపారు.

స్వర్ణాంధ్రకు ఎన్‌బిఎ టైర్‌వన్ గుర్తింపు

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని సీతారామపురంలోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలకు ఎన్‌బిఎ (నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్) టైర్ వన్ గుర్తింపు లభించింది. గురువారం ఈ మేరకు కళాశాలలో ఛైర్మన్ కొండవీటి సత్యనారాయణ ఇతర యాజమాన్య సభ్యులు విలేకరులతో మాట్లాడారు. ఎన్‌బిఎ బృందం జూన్ 21, 22, 23 తేదీల్లో కళాశాలకు విచ్చేసి వారు నిర్దేశించిన ప్రామాణికాలన్నీ స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలకు ఉన్నాయని గుర్తించిన బృందం ఎన్‌బిఎ టైర్‌వన్ గుర్తింపును మంజూరు చేసింది. ఇంజినీరింగ్ కళాశాలలో ఇటువంటి గుర్తింపు అరుదుగా లభిస్తుంది. కళాశాలలోని సిఎస్‌ఇ, ఇసిఇ, ట్రిబుల్ ఇ, మెకానికల్, ఐటి ఐదు బ్రాంచులకు గుర్తింపు లభించిందన్నారు. ఒకేసారి ఐదు బ్రాంచులకు రావడం అరుదైన విషయమన్నారు. ఈ గుర్తింపు 3 సంవత్సరాలు ఉంటుందన్నారు. మొత్తం 10 కేటగిరీలుగా పరిశీలించి తర్వాత ఈ గుర్తింపు వస్తుందన్నారు. ఈ గుర్తింపు వల్ల తమ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాల కోసం ప్రపంచంలోని ఏ దేశంలో అయినా అవకాశాలు సులభతరం అవుతాయన్నారు. తమ కళాశాలకు ఇప్పటికే నాక్, అటానిమస్ గుర్తింపులు ఉన్నాయన్నారు. 2001లో మూడు బ్రాంచులతో 180 మంది విద్యార్థులతో ప్రారంభమైన విద్యా సంస్థ ప్రస్తుతం 7500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కళాశాల కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్లు అడ్డాల శ్రీహరి, ప్రసాద్ పులపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ గోపీచంద్, కళాశాల ఎన్‌బిఎ కన్వీనర్ స్వామినాథన్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈసీ పాస్‌పోర్టు పడిపోయింది

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం ఆచంట వేమవరం గ్రామానికి చెందిన చెల్లుబోయిన రాముడు తండ్రి : వెంకన్న అను నా యొక్క ఒరిజినల్ ఈసీ పాస్పోర్ట్ పడిపోయింది. ఈసీ పాస్పోర్ట్ నెంబర్ : X0961194 ది.08 - 08-2024వ తేదిన ఆచంట వేమవరం నుండి ఆచంట మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ఈసీ పాస్పోర్ట్ పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

చెల్లుబోయిన రాముడు
తండ్రి వెంకన్న (డోర్ నెం : 4 - 166/ఎ)
ఆచంట వేమవరం, ఆచంట మండలం
ప.గో.జిల్లా. సెల్ : 9177798829

In the Court of the VII Addl. District Judge - Cum - Family Court, Eluru, W.G.District
E.A. No. /2024 in
E.P. No. 125/2021
in ARC No. 117/2015

Between:
M/s. Shriram City Union Finance Ltd., Chintalapudi ...*Petitioner/ DHr*
AND
Smt. M.Subadhra and Others ...*Respondents/ JDrs*

JDrs:
Muggulla Madhavi, D/o. Lakshmi Narayana, Hindu, Female, aged 25 years, D.No. 5-21, Main Road, Yarraguntapalli, Chintalapudi Mandal, W.G.District.

యిందు పై గ్రంధములో మీ యొక్క హాజరు నిమిత్తం **ది. 27-09-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట వ్యక్తిగతంగా గాని, మీ లాయరు గారి ద్వారా గాని హాజరు అయిన మీ యొక్క అభ్యంతరములు తెలియ చేసుకొనవలయును. లేనిచో మీ పరోక్షమున తీర్మానము చేయబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

12-09-24 — **K.V.S.N.R.GOPAL**, Advocate, Eluru

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్ వారి కోర్టులో
Debtor IP No.10/2021

Between:
పిటిషనర్ : గురుజు వరప్రసాద్, S/o.శివయ్య, డోర్ నెం.1-66, శివ దేవుని చిక్కాల గ్రామం పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా.
Vs
రెస్పాండెంట్లు: R1.బొరుసు వెంకటేశ్వరరావు, మేడపాడు గ్రామం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.
R2.ఇంటి శ్రీరామ్ @ అబ్బాయి గారు, తిల్లపూడిపాలెం, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా,
R7.నీలం తాతాజీ, తిల్లపూడి, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా.
R8.పనతుల రామాంజనేయులు, S/o. వెంకటేశ్వర రావు, పొలమూరు గ్రామం, పాలకొల్లు మండలం.
R10.జంపన చైతన్య వర్మ, శివ దేవుని చిక్కాల గ్రామం, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా.
R11. ఆర్.సూరిబాబు, మెంటివారి తోట, భీనువరం, ప.గో.జిల్లా.
R13. కొప్పర్తి సాయి రామ్. S/o.శ్రీరామమూర్తి, శంకరమఠం, భీమవరం ప.గో.జిల్లా
R14. నడపన శేషు, S/o.వెంకటేశ్వరరావు తిల్లపూడి, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా.
R16. వేలిది అమ్మి రాజు, S/o.మాసేను శివ దేవుని చిక్కాల గ్రామం, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా.
R17. గంధం చందు, S/o.హరిబాబు, వీరవాసరం గ్రామం, వీరవాసరం మండలం, ప.గో.జిల్లా

పై నెంబరు గ్రంధంలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకోకుండా కాలయాపన చేసినందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. కాబట్టి ది.17-09-2024న ఉ గం. 10:30 ని.లకు మీరు వ్యక్తిగతంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని మీ వాదన తెలియజేయవలసిందిగా కోరుచున్నాను. లేనిచో పై పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా :17-9-2024
డి. సుబ్రహ్మణ్యం, అడ్వకేట్, పాలకొల్లు
సెల్: 98491 73674

డాక్యుమెంట్సు పోయినవి

వంగపండు శ్రీనివాసరావు అను నేను పూళ్ళ గ్రామంలో డోర్ నెం: 3-181లో నివసిస్తున్నాను. నేను పూళ్ళ నుండి భీమడోలు వెళ్ళుతుండగా దారి మధ్యలో ఒరిజినల్ దస్తావేజు పత్రములు పడిపోయినవి. దస్తావేజు నెంబర్స్: 6210/2020, 3120/2021. ది. 04-09-2024 న పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు.

వంగపండు శ్రీనివాసరావు
S/o. అప్పారావు
పూళ్ళ గ్రామం
భీమడోలు మండలం, ఏలూరు జిల్లా
సెల్: 77022 88088

<u>వేలం ప్రకటన</u>
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 10 of 2020 in
O.S. No. 100 of 2016

Between:
పిటీషనర్/ డి. హెచ్. ఆర్: కోళ్ళ సూర్యనారాయణ
మరియు
రెస్పాండెంటు/ జె.డి.ఆర్: ధనాని నాగమణి

పై నెంబరు ఇ.పి.లో పిటీషనర్/ డి.హెచ్.ఆర్‌కు రావల్సిన ఇ.పి. బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంటు/ జె.డి.ఆర్.కు చెందిన యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **ది. 27-09-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితూ పై కోర్టు వారి ఆవరణలో సదరు షెడ్యూలు ఆస్తిని పాలకొల్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచిలోని తనఖాకు లోబడి శ్రీ కోర్టు వారు వేలం వేయుదురు. కావున ఆసక్తి ఉన్నవారు సదరు వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

<u>షెడ్యూలు ఆస్తి వివరం:</u>
ప॥గో॥జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్ట్రారులో చేరిన ఉల్లంపర్రు గ్రామపంచాయతీ ఏరియాలో ఉల్లంపర్రు గ్రామం తాలూకు జిరాయితీ పల్లం రి.స. నెం. 21రులోని ప్లాట్ నెం. 22లో పడమర వైపు 81-0-0 చ॥గ॥ స్థలం అందులోని ఇ.నెం. 4-248 రు ఆర్.సి.సి. డాబా యిల్లుకు హద్దులు.
తూర్పు: ఇంజేటి వెంకటేశ్వరరావు ఇల్లు స్థలం. **దక్షిణం:** దాసరి ముత్యాలమ్మ స్థలం. **ఉత్తరం:** రోడ్డు. **పడమర:** రోడ్డు.
ఈ హద్దుల మధ్య ఆర్.సి.సి. బాబా యిల్లు స్థలం ఈజుమెంటు హక్కులు సహా.
డి. హెచ్. ఆర్. విలువ: రూ. 5,00,000/-లు
అమీనా విలువ: రూ. 15,00,000/-లు
సబ్ రిజిస్ట్రార్ విలువ: రూ. 14,90,000/-లు

నర్సాపురం — **జక్కంశెట్టి వెంకటేశ్వరరావు**
ది.12-09-2024 — అడ్వకేటు, నర్సాపురం

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO. 869 OF 2024

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ..Plaintiff
And
Sri Eswartrinath Kumar Seelamanthula @SET Kumar, S/o. Sri Seelamanthula Kalidasu, aged about 31 years, Occ: Carpenter, R/o.H.No.2-162, Main Road, Ramalayam Street, K Kannapuran, West Godavari, Andhra Pradesh-534311 ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,28,577.25Ps. (Rupees One Lakh Twenty Eight Thousand Five Hundred Seventy Seven and Twenty Five Paise only)with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to 25-09-2024 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036

<u>వేలం ప్రకటన</u>
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. 36/2019 in O.S. 314/2014

Between:
DHR: వద్ది వెంకట ఆనందరావు
Vs
JDR: కొపనాతి నాగరాజు అనే నారాయణస్వామి

<u>షెడ్యూలు</u>
పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు సబు రిజిస్ట్రారులో చేరిన కొత్తోట గ్రామపంచాయతీ ఏరియాలోని ముత్యాలపల్లి రెవిన్యూ గ్రామం తాలూకు
1వ ప్రతి: జిరాయితీ మెరక కొబ్బరితోట ఆర్.ఎస్. నెం. 62/3డి రు పూరా య. 4-02ట్లులో య.0-37 ట్లుకు హద్దులు.
తూర్పు: కొపనాతి నారాయణస్వామి వగైరాల భూమి. **దక్షిణం:** ఉప్పుతేరు మార్జిన్ అదవి భూమి. **పడమర:** మైలపోతు రాజు గారి భూమి. **ఉత్తరం:** కొల్లాటి వెంకటేశ్వర్లు గారి భూమి.
యీ హద్దుల మధ్య య. 0-37ట్లు భూమి వివిధ ఫలవృక్షములు సహా.
2వ ప్రతి: జిరాయితీ మెరక ఆర్.ఎస్. నెం. 60/7ఎ రు పూరా య. 0-44ట్లులో య. 0-13ట్లుకు హద్దులు.
తూర్పు: రేవు సత్యవతి గారి భూమి. **దక్షిణం:** కొపనాతి పద్మారావు గారి భూమి. **పడమర:** దండబోయిన బేబి గారి భూమి. **ఉత్తరం:** రోడ్డు మార్జిన్ భూమి.
యీ హద్దుల మధ్య య. 0-13ట్లు భూమి, యిందులోని నానావిధ ఫలవృక్షములు సహా.

పై షెడ్యూలు దాఖలా ఆస్తిని DHR యొక్క బాకీ వసూలు నిమిత్తం పై కోర్టు వారు **ది. 3-10-2024 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥** లగాయితూ కోర్టులో వేలంలో విక్రయించుదురు. కాబట్టి సదరు వేలంలో పాడుకొనుటకు కోర్టు వారు యీ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయుచున్నారు. యిందు మూలముగా యావన్మందికి వేలములో పాల్గొనగలందులకు కోరడమైనది.

1వ అయిటం:
DHR వాల్యూ : రూ.3,70,000/-లు
అమీనా వాల్యూ: రూ. 9,50,000/-లు
2వ అయిటం:
DHR వాల్యూ : రూ.1,30,000/-లు
అమీనా వాల్యూ: రూ. 39,00,000/-లు
(By Order of Court)

గునిశెట్టి శ్రీనివాసరావు
నర్సాపురం — DHR తరపు అడ్వకేటు
11-9-24 — నర్సాపురం, సెల్: 9553126234